'నువ్వేం చేసేవో నీకు తెలుసా?'

'నా పరిస్థితిలో వున్నవాళ్ళంతా చేసేదే. ఇందులో వింతేముంది?'... "ఎంత భావగర్భితమైన వాక్యాలు" అన్నాడు గోపాలం. గోడమీద అంతకుముందెవరో రాసిన రాతలు చూపిస్తూ. శారద కేమీ అర్థంకాక చూస్తోంది. అతనికి తోచిన వేయి అర్థాలలోనూ ఒక్కటీ ఆమెకు తోచలేదని ఆమె ముఖమే తెలుపుతూంది. హోటల్లో, గదిలో, మంచంప్రక్క గోడ మీద ఏ సోమరిపోతులో వినోదార్థం రాసుకుని వుంటారు!! ఇంతలో హోటలు కుర్రాడు ట్రేలో కాఫీ తెచ్చి, టేబిలు మీద పెట్టి వెళ్ళిపోయేడు. ఇద్దరూ కాఫీ త్రాగడానికి కూర్చున్నారు. గోపాలం ఒక కప్పులోపోసి శారదముందు పెట్టేడు. తాను త్రాగబోయి, నాలుక కాలి, ప్రక్కన పెట్టేడు. ఆ వెచ్చని కాఫీనుండి లేచే ఆవిరి అతని మనోభావాలతో కలిసి పైకి ప్రాకిపోతూంది. ఏయే సంఘటనలు ఎలాగ ఉచ్చదశకు దారితీసి తన్నింతవరకూ తీసుకు వచ్చేయో గోపాలం ఆలోచిస్తున్నాడు.

* * * *

నాలుగేళ్ళక్రితం గోపాలం, శారద బి. ఏ సీనియరులో వుండేవాళ్ళు. ఏ

శ్రీ జయంతి శ్రీరామమూర్తి

ముహూర్తాన పరస్పరం తెలుసుకున్నారో గాని స్నేహం జన్మాంతర భాంధవ్యంలాగ యేర్పడింది. ఏదినమైనా శారద క్లాసుకి ఆలస్యంగా వస్తే, గోపాలానికి పాఠమే తెలిసేది కాదు. శరీరం బెంచీమీదవున్నా అతని మనస్సు గాలిలో విహరించేది. సాయంత్రం శారదను కలుసుకోకుండా ఇంటికి పోయేవాడుకాడు. శని ఆదివారా లతనికి గడపడం దుర్భర మనిపించేది. సోమవారం ఉదయం అతనికో ఉగాది. ఇక శారదా యేమాత్రం తీసిపోలేదు. క్లాసులో ఎవరితోనూ మాట్లాడని శారద గోపాలంతో చనువుగా మాట్లాడేది. అతని నోట్సుపుస్తకాలు తరచు తీసుకువెడుతుండేది. అతనికి తన పుస్తకాలిస్తుండేది. కాలేజీ విడిచిపెట్టేక చాలాసేపు లోకాభిరామాయణం విప్పుతూండే దతనితో. అతడు టెన్నిస్ పందేలు గెలిచినప్పుడల్లా అభినందిస్తుండేది. తోటివిద్యార్థిను లతన్ని గురించి ఏమి చెడ్డగా మాట్లాడినా, ఆమె అతని పక్షాన్నే వాదించేది. ఆ విషయా లతనికీ తెలుసు. గేమ్సు రిప్రజంటేటివ్‌ని ఎన్నుకోవాలి. శారద గోపాలం తరఫున కేన్వాస్ చేసేది వోట్లకి. ఆంధ్రాభ్యుదయవారం వచ్చింది. ఆహ్వాన సంఘానికి గోపాలం ప్రెసిడెంటు. శారద సెక్రటరీ.

ఒకనాడు బి. ఏ విద్యార్థులు ప్రొఫెసర్లకు 'టీ పార్టీ చేసేరు. ఆ రోజుతో కాలేజీ క్లాసులు ఆఖరు ఆ సంవత్సరానికి విద్యార్థులు చాలామంది మాట్లాడే రాసందర్భంలో, ఒకరినుండి ఒకరు పొందబోయే ఎడబాటుకి తమ సంతాపాన్ని వెలిబుచ్చుకున్నారు. గోపాలంకూడా మాట్లాడేడు. అతన్ని గాఢమైన విచార మావేశించింది. అతను తలపోసే ఎడబాటు శారదతో- ఎడబాటేనని అతని కళ్ళే చెబుతున్నాయి. ఆ విషయం శారదా గ్రహించింది. గోపాలం మనస్సు ఎంత సున్నితమైనదో ఆమెకు తెలిసింది. టీ పార్టీ ముగిసింది. ప్రొఫెసర్లు కార్లమీద, జట్కాల మీద తరలిపోతున్నారు తమ సంసార మహాసామ్రాజ్యాలకి. విద్యార్థులు సైకిళ్ళమీదా, కాళ్ళమీదా తమతమ వెలవులు చేరుకుంటున్నారు. శారదా, గోపాలం అక్కడే వుండిపోయేరు కొయ్యబొమ్మల్లాగ. సూర్యుడస్తమిస్తున్నాడు. గోధూళి లేస్తూంది. నీరెండ కాంతిలో తళతళలాడుతూన్న స్వర్ణ విగ్రహం లాగుంది శారద. గోపాలం, శారదా కాలేజిహాస్టలు దాకా నడిచా రెల్లాగో కష్టం మీద. నిర్జీవ ప్రతిమలలా గోడకానుకు నిలపడ్డాడు. చూస్తారు, కాని మాట్లాడరు. ఆ ప్రక్కన పోతూన్న కుర్రాడొకడు వెనక్కి తిరిగి చూస్తూ నడుస్తున్నాడు. చీకటి పడినసంగతి ఎలక్ట్రిక్ లైట్లు తెలుపుతున్నాయి. హాస్టలు మేట్రన్ బయటకువచ్చి "ఆయనెవరు?" అంది. శారద తడుముకోకుండా "మా అన్నయ్య" అంది. మేట్రన్ వెనక్కి వెళ్ళిపోయింది. గోపాలం, "శారదా! ఈ దిన

(18-వ పేజీ చూడండి)

పొరపాటు

(8-వ పేజీ తరువాయి)

మెంత ఉత్కృష్టమైనదో మనజీవితాల్లో" అన్నాడు.

"నిస్సందేహంగా ఇది తిరిగి రాదుకదా!" అంది శారద.

"అయితే మరచిపోవుకదా - ఈ బాట సారిని"...గోపాలం "అదెల్లాగ సాధ్యం? మరచిపోతే నువ్వే మరచిపోవాలి" అంది శారద.

"అసంభవం. నాజీవితంలో ప్రతిరోజూ ఇల్లాగే గడిస్తే ఎంతబాగుండును" అన్నాడు గోపాలం. గోడవనకనుంచి మేట్రనుదగ్గింది శారద తడబడుతూ "పోతాను. ఆలస్యమయింది." అంటూ తిరుగుతూంది. గోపాలం "శారదా" అంటూ చెయ్యి చాపేడు. శారద వెనుదిరిగి "ఏం?" అంది.

"ఏమీ లేదు. శారదా. నువ్వు పోబోతూంటే ఆపూల వాసనలు నన్నాహ్వానించినట్లయింది" అన్నాడు.

శారదకేం బోధపడక, తనతల్లో మల్లెపూగుత్తి తీసి అతనిమీదవిసిరి లోనికి వెళ్ళిపోయింది. గోపాలం కోర్కె ఫలించినట్లయింది. జన్మాంతరపుణ్యాలేవో ఫలరూపం తాలుస్తున్నాయి!! శారద చూపిన సమ్మతియిదేనని రూఢిచేసుకున్నాడు. ఆ రాత్రి చదువుతున్నంతసేపూ ఆ పూల గుత్తిని ప్రక్కనే పెట్టుకున్నాడు. ఆ ఘుమఘుమల మత్తులో ఎప్పుడు నిద్రపట్టిందో అతనికే తెలియదు. తెల్లవారేక మేలకువవచ్చి చూసుకున్నాడు. ఆపూలు వాడి వత్తలై పోయేయి. అవి చూస్తే విచారం కలిగిందతనికి. అయినా ఆ ఎండిన రేకులే జాగ్రత్త చేసుకోతలుచుకున్నాడు జీవితనిధానాలుగా

పరీక్షలయిపోయేయి. శారద పట్నం వెళ్ళిపోయింది. తండ్రిదగ్గిరికి. గోపాలం తిరిగి వచ్చేసేడు తన కుగ్రామానికి. ఎంత మరచిపోదామనుకున్నా అతను శారదను మరవలేకుండా వున్నాడు. నిరంతరం ఆమె అతని హృదయరంగంలో నృత్యం సలుపుతూంది. ఆమె మాటలతని హృదయకుహరంలో ప్రతిధ్వనిస్తున్నాయి. వెన్నెల రాత్రులలో అతనికి శారద ముఖబింబం గోచరిస్తుంది. చీకటి రాత్రులలో ఆమె వినీలకుంతలాలు, వానిపై ముడిచిన పూరేకలు కనిపిస్తాయి. ఇలాగ ప్రకృతిలోని ప్రత్యణువులోనూ శారద విలాసమే కొంచెమో గొప్పో వ్యక్తమవుతూంటుంది. ఒకరాత్రి శారదకి తనకీ గల స్థితిగతులన్నీ సరిచూసుకుని, పోల్చుకున్నాడు. మర్నాడే ఉత్తరం రాసేడు "ప్రియసోదరీ—" అని మొదలుపెట్టి - జవాబు వెంటనే వచ్చింది.

రెండో ఉత్తరం రాసేడు గోపాలం.

"ప్రియసోదరీ శారదా" అని. దానికీ జవాబు వచ్చింది. గోపాలం తిరిగి రాసేడు "ప్రియసోదరీ శారదాదేవీ" అని సంబోధిస్తూ. జవాబు నాలుగురోజులు ఆలస్యమయ్యేక వచ్చింది. గోపాలం కొంచెం ధైర్యం వహించి రాసేడు - "ప్రియమైన శారదా" అంటూ. దానికీ జవాబు వచ్చింది. ఆమెమాత్రం అతనిలా సంబోధనలు మార్చడంలేదు. ఎప్పుడు రాసినా "ప్రియసోదరా" అనే మొదలుపెడుతుంది. ఈ మాటు గోపాలం తెగించి రాసేడు "ప్రియా!" అంటూ జవాబు రాలేదు— ఈనాటిదాకా!

ఈనాడు గోపాలం జీవితంలో పండుగ. పట్నం రావడమేమిటి, హోటల్లో గది తీసుకోవడమేమిటి, శారద యింటికివెళ్ళి ఆమెను కలుసుకోవడమేమిటి - పనులన్నీ వాటంతటవే జరిగిపోతున్నాయి. గోపాలం తన యింటికి రావడంతోనే ఎన్నో యుగాల తర్వాత కలుసుకున్నట్లు సంతోషించింది శారద. కాలేజీ స్నేహితులని గురించి గంటసేపు మాట్లాడింది. ఆ తర్వాత కవిత్వపురీతులు, అనంతరం రాజకీయాలు ప్రసంగించింది. పిమ్మట భోజనానికి లెమ్మంది. గోపాలం మచ్చుకు కొంచెం బెట్టుసరి చేసి వప్పుకున్నాడు. భోజనం చేస్తున్నంతసేపూ గోపాలానికి వొళ్ళు తెలియలేదు. లోకంలోవున్న ఆనందమంతా తనమీద విరుచుకుపడుతున్నట్లయిందతనికి. 'ఉక్కిరి బిక్కిరి కాకుండా ఈ ఆనందాన్నంతా ఆస్వాదించకలనా' అనే సంకోచంకూడా పొడసూపింది అతని మనస్సులో. మధ్యాహ్నం మూడయింది. గోపాలం మ్యాటినీ సినీమాసంగతి మాట్లాడడమేమిటి, శారద తటిల్లతలా తయారుకావడమేమిటి? సినీమాలో కూర్చున్నట్లైనా తెలియకుండా గోపాలం ఆనందసాగరంలో ఈదుతున్నాడు. అతనిలో వాంఛా, వివేకం వాగ్వాదం చేసుకుంటున్నాయి.

"ధైర్యం వహించు. సమయం మించిపోతూంది."

"ఎలాగ? ఏమైనా అనుకుంటుందేమో"

"అయితే అంత అధైర్యవంతుడికి త్రిలోకసుందరి వశం కాదు"...

గోపాలం శారదవైపు చూసేడు. ఆమె కళ్లు తెరవైపే వున్నాయి. తెరమీద మెరిసే తెల్లటి కాంతిరేఖ ఒకటి ఆమె బుగ్గలమీద మెరుస్తోంది. "ఎందుకైనా మంచిది తొందరపడి రసాభాస చేసుకోకూడదు"ని గోపాలం నిశ్చయించుకున్నాడు.

సినీమా వదిలేసేరు. ఇంటికి వెడదామంటూన్న శారద నాపి "నారూమ్‌లో పర్సు మరిచివచ్చేను. అది తీసుకు వెడదాం" మన్నాడు గోపాలం. శారద మాటాడక అనుసరించింది. హోటల్లోకి వచ్చి, గది తలుపుతీసేడు గోపాలం. వెంటనే శారదకి గోడమీద రాతలు చూపించేడు.

* * * *

"కాఫీ చల్లారి పోతూంది. త్రాగండి" అంది శారద. గోపాలం ఉలిక్కిపడి ఒక్క గుక్కలో పిల్చేసేడు ఎప్పుడో చల్లారి పోయిన కప్పు కాఫీ.

"సరే, యికవెడదామా" అంటూ శారద లేచి చీర కుచ్చెళ్లు సవరించుకుంటోంది. గోపాలం లేచేడు ఆమె ఛోలీ క్రింద మెరిసే తెల్లటి శరీరకాంతుల్ని పరికిస్తూ. బయట రేడియోపాట వినబడుతూంది.

"నీ మురళి మ్రోతలో వలపు పిలుపుందిరా
మ్రోగింపరా మురళి కృష్ణా!"

"ఆ పాట విన్నావా శారదా" అన్నాడు గోపాలం.

"విన్నాను. బాగుంది." అంది ఆమె. గోపాలం కొంచెం తడబడుతూ

"శారదా, ఒక్కమాట చెప్పనా, నా హృదయంలో మాట" అన్నాడు. శారద మాట్లాడకుండా చూస్తూంది.

ధనురాకృతితో నల్లగా మెరసే ఆమె కనుబొమల మరుగున అతనికేవో ఆశాజ్యోతులు కన్పించేయి.

"శారదా. నువ్వు వెన్నెలవు. నేచీకటిలో బ్రతకలేను." అన్నాడు గోపాలం. శారద నిర్ఘాంత పోతూంది. గది తలుపూ మూయబడేవుండడం, అతనూ అలాంటి మాటలు మాట్లాడటం చూస్తే ఏం చెయ్యాలో ఆమెకు తోచలేదు.

"శారదా. నువ్వే నా సర్వస్వానివి తిరస్కరించకు" అంటూ గోపాలం ఆమె చెయ్యిపట్టుకోబోయేడు. ఇంతలో హోటల్ అదిరేటట్టు 'టప్' అన్న శబ్దం వ్యాపించిం

రొక్కంగా అప్పులు తీసుకొనండి

వడ్డీ పద్ధతిమీద మీరు అప్పులు తీసుకొనవచ్చును. ఒక గవర్నమెంటు బాండు మెంబర్‌షిప్ ఫారము రు. 4/- లకు పంపబడును. దానిని పూర్తిచేసి పంపిన వెంటనే మీకు డబ్బు చేరును.

RELIABLE CIRCULATION COMPANY,
Post Bag No 64. **CALCUTTA 1.**

జారిపోతున్న పమిట సర్దుకుంటూ, కందిపోయిన అరచేతిని చూసుకుంటూ శారదతలుపు తెరచింది. హోటల్ కుర్రాడు.

"ఏం సార్! కప్పులు క్రింద పట్టాయా" అంటూ గదిలో అడుగుపెట్టేడు. సమాధానం చెప్పేందుకు గోపాలానికి స్థిమితం లేదు. బయటికి వెడుతూన్న శారదననుసరించేడు. ఆమె సరాసరి వీథి మొగలో జట్కాయెక్కింది. గోపాలం వెనకాలే వచ్చి నిలబడ్డాడు. బండి కదిలింది శారద "శలవు" అంటూ నమస్కారంచేసి మొహం త్రిప్పుకుంది. బండి కనుచూపుమేర దాటేవరకూ గోపాలం అక్కడే వుండిపోయేడు. ఆ తర్వాత వాచిన తన దవడ తడుముకున్నాడు.

* * * *

స్వగ్రామానికి తరలివచ్చినా గోపాలానికి ఆరాటం తగ్గలేదు. ఏం? తనకేంలోటు? ఆస్థిలేదనా? చదువులేదనా? శారద, తనని మోసగించి అవమానంచేస్తుందా? ఒకనాడు తెగించి ఉత్తరం రాసేడుస్పష్టంగా.

"ప్రియమైన శారదా!

నువ్వేంచేసేవో నీకు తెలుసా!" అని వెంటనే జవాబువచ్చింది.

"ప్రియసోదరా!

నా పరిస్థితుల్లో వున్నవాళ్లంతా చేసేదే. ఇందులో వింతేముంది? పోనీలే. ఆమాటెందుకింక? నీక్షేమం తరచు రాస్తూవుండు ఇక్కడ నేనూ, నాభర్తా క్షేమంగావున్నాం. ఆనందంగా రోజులు గడుపుతున్నాం. వీలైతే ఇంకోసారి రా.

శారద.

గోపాలం చదువుకుని పడకకుర్చీలోనే కొయ్యబారి పోయేడు—"శారద కదివరకే పెళ్ళయిందా" అని. "అయితే ఆమె ఎందుకు చెప్పలేదు? తానెందు కడగలేదు? తప్పక ఈ ముఖ్యవిషయం అడగని పొరపాటు తనదేనని తెలుసుకున్నాడు. వింత కాని వింత యేదో అతన్ని ఆవరించింది 'నువ్వేం చేసేవో నీకు తెలిసిందా' అంది అంతరాత్మ 'నా పరిస్థితిలో వున్నవాళ్లంతా చేసేదే. ఇందులో వింతేముంది' – అని ఆఖరికి సమాధానం చెప్పుకున్నాడు గోపాలం.

దాగిన ద్వేషం

(7-వ పేజీ తరువాయి)

ఇద్దరూ ఒకడాబా ఇంట్లో ప్రవేశించారు. హాల్లో నాలుగు కుర్చీలు, ఒక మేజా వున్నాయి కొద్దిదూరంలో ఒక కాంప్ కాట్ ఉంది. "ఇది ఒక స్నేహితుడి ఇల్లు. ఈ కుడి పక్క ఇంట్లోనే ఒక పెంకుటిల్లుంది. అంకరాజు ఉండేది ఆ యింట్లోనే." అన్నాడు రామచంద్రరావు.

ఎడమవైపున ఒక కిటికీ వుంది. ఆ కిటికీ పక్క చిన్నదొడ్డి, పూల మొక్కలూ ఉన్నాయి ఆపక్క ఒక పెద్ద మేడ కనిపిస్తోంది. మాధవరావు కిటికీలోనుంచిచూశాడు మేడమీద వరండాలో రెండు తలలు కనిపించి హఠాత్తుగా మాయమైనాయి. మాధవరావుకి అనుమానం అధికమయింది.

"రోడ్డుమీద డాక్టర్ మూర్తిగారికారుంది. తీసుకుపొమ్మని డ్రైవరుతో చెప్పి వెంటనే రా పనుంది." అన్నాడు రామచంద్రరావుతో. రామచంద్రరావు వెళ్లిపోయాడు.

మనదేశం

(4-వ పేజీ తరువాయి)

వారికి విరుద్ధంగా ఈ ఆందోళన పనికిరాదని మంత్రి భక్తవత్సలంగారన్నారు. కులద్వేష ప్రచారం కూడదని ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు ఉపన్యాసమిచ్చారు. ఉత్తరాదివారికి విరుద్ధంగా ఇలా పికెటింగ్ చేస్తున్న ద్రావిడనాయకులకి భక్తవత్సలంగారు ఒక ఉపదేశమిచ్చారు. భారతదేశంలో నలుమూలలా, పల్లెపల్లెలా వ్యాపించి, స్థిరపడి, ధనమార్జించి, తమిళ్నాడుకి చేర వేసుకుంటున్న తమిళ గుమాస్తాల్ని, అరవ సెక్రటరీల్ని, అరవ సబ్ డివిజనల్ ఆఫీసర్లని, అందరికంటె ముఖ్యంగా అరవ హోటళ్ళవారిని ఉత్తరాదివారు వెళ్ళగొట్టినట్లయితే ఏమౌతుందో ఆలోచించుకోమన్నారు భక్తవత్సలంగారు. ద్రావిడ నాయకు లీవిషయాన్ని ఇదివరకే ఆలోచించి ఉన్నారు. లోకమంతటా వ్యాపించిన వారు అరవ బ్రాహ్మణులేననీ, ఆ బ్రాహ్మణు లందరూ ఒకప్పుడు ఉత్తరాదివారేననీ, పూర్వశతాబ్దాలలో వారు దక్షిణాదికివచ్చి వలస ఏర్పరచుకున్న వారనీ, కాబట్టె వారిని ఉత్తరాదికి వెల్లగొట్ట వచ్చుననీ, వారిని ఉత్తరాదివారు లేవగొట్టినా తమకు చింత లేదనీ ద్రావిడనాయకుల సమాధానం.

చెన్నపట్నంలో పికెటింగ్ సందర్భంలో పోలీసులు న్యాయంగా ప్రవర్తించడంలేదని కొందరారోపించారు. మంత్రి గోపాలరెడ్డి గారన్నట్లు ఇటువంటి నింద పోలీసువారిపైన పడవెయ్యడం మామూలయింది. ఇది వాస్తవమో అపనిందో మనకు తెలియదుగాని జరిగిన ఒక సంగతి మాత్రం తెలుసును. పికెటింగ్ చేస్తున్న వారు దౌర్జన్యానికి దిగనిమాట నిజమే. కాని వారి చుట్టూ వందలాది జనం చేరడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతున్నదని చెప్పి పోలీసులు నాయకులను కున్నవారిని ఆరేడుగుర్ని అరెస్టుచేసి స్టేషన్‌కి తీసుకువెళ్ళి దుకాణాలు మూసివెయ్యగానే విడిచిపెడుతున్నారు. ఈ కులద్వేషకారుల ప్రవర్తనకూ పోలీసు లవలంబిస్తున్న పద్ధతుల్ని గమనించడానికి ఒక స్వామిజీ ఒక గుజరాతీ హోటల్‌కు ఎదురుగా నిలబడి పరిశీలిస్తుండగా, (వీరు ద్రావిడోద్యమానికి వ్యతిరేకులు) వీరిని పోలీసువారు అరెస్టుచేసి నిష్పక్షపాత బుద్ధిని ప్రకటించుకున్నారు.

ప్రకాశంగారి నోటీసులు

బుతు ధర్మాన్ననుసరించి మళ్లీ ప్రకాశంగారి నోటీసు మద్రాసు శాసనసభ స్పీకర్ గారికి అందింది. కొందరు మంత్రుల అవినీతి ప్రవర్తన గురించీ అధికారదుర్వినియోగం గురించీ శాసనసభ్యులతో ఒక సెలక్టుకమిటీ విచారణ జరపాలని శాసనసభ కిందటి సమావేశంలో వీరిచ్చిన తీర్మాన ప్రతిపాదననోటీసుకు కాలదోషం పట్టినందువల్ల తిరిగీ నోటీసు ఇవ్వవలసివచ్చింది. నోటీసు ఇవ్వడం తడువు, కాంగ్రెస్ కార్యావర్గం నిర్మాణం ఇంకా అవుతూవున్న సమయంలోనే, ఈ మారు తప్పకుండా ప్రకాశంగారిపైన డిసిప్లినరీ ఆక్షన్ తీసుకు తీరతారని, అలా తీసుకోగలరని తమకు గాలికబుర్లు అందాయనీ కొందరు మంత్రులు పుకార్లు పుట్టించేశారు. నిజానికి వారికి అప్పటికి అందిన గాలికబురుగాని తంతికబురుగాని ఏమిటంటే వెంకట్రావుగారు మళ్ళీ కాంగ్రెస్ కార్యదర్శిగా నియమింపబడ్డారని మాత్రమే. ఆచిలవకు ఈపలవ పుట్టడానికి ఆట్టే సేపు పట్టలేదు.

[సీతారామ్]